క్లుప్తంగా

ఎరువుల దుకాణం తనిఖీ

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగాపురంతండాలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం కూసుమంచి ఏడీఏ ఎస్.విజయచంద్ర తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్, అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదే విధంగా నాచేపల్లి, రాజారాంపేట, ముజ్జుగూడెం, రాజేశ్వరపురం సొసైటీ పరిధిలోని మినీ గోడౌన్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి అరుణకుమారి, వ్యవసాయ విస్తీరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులు 'అన్నం'కు అప్పగింత


వృద్ధులను ఫౌండేషన్‌కు తరలిస్తున్న సభ్యులు

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో మేల్ సర్కిల్ వార్డులో గత కొన్ని రోజులుగా ఉన్న ఇద్దరు అనాథ వృద్ధులను ఆస్పత్రి సిబ్బంది సోమవారం అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ఆస్పత్రిలో తాత్కాలిక సేవలు అందించి, వీరి పోషణ కోసం సిబ్బంది అన్నం సేవా ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావుకు అప్పగించారు.

కమిటీ ఎన్నిక

తిరుమలాయపాలెం: ఐఎన్‌టీయూసీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా సోమవారం తిరుమలాయపాలెం మండల మిషన్ భగీరథ ఐఎన్‌టీయూసీ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా ఉప్పునూతల ఉపేంద్రయ్య, కార్యదర్శిగా దారవత్ కిషన్, గౌరవాధ్యక్షులుగా గోగ్రెపాటి రవీందర్ గౌరవ సలహాదారుడిగా పల్లి ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా నందిపాటి మల్లికార్జున్, సహాయకార్యదర్శిగా భూక్య శ్రీధర్, కోశాధికారిగా సయ్యద్ సైదామీర్, ప్రచారకార్యదర్శిగా తురక ప్రభాకర్‌తో పాటు సభ్యులుగా వెంకన్న, వీరబాబు, మహేష్, నరేష్, అనిల్‌లను ఎన్నుకున్నారు.

చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: యువత చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఏఎస్సై కె.కోడేత్రాచు సూచించారు. మండల కేంద్రంలోని సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఆపద సమయంలో బాలికలు 100 నెంబర్ వినియోగించుకోవాలని, యువకులు రహదారుల వెంట ర్యాగింగ్, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కుర్చీల వితరణ

రఘునాథపాలెం: మండలకేంద్రమైన రఘునాథపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సోమవారం చిన్నారులకు ఉపయోగపడే విధంగా బాదావత్ రోషిత కుర్చీలను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా భద్రమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరుకారం
వినోద	సైంధవ్
సాయిరాం	నా సామిరంగ, గుంటూరుకారం
ఆదిత్య	సలార్
శ్రీనివాస	హనుమాన్
సుందర్	హనుమాన్

\- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	3
వంకాయ	26		20
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	60	చుక్కకూర	3
బీర	50		20
దొండ	18	తోటకూర	2
పొట్లకాయ	40		10
నాటు చిక్కుడు	110	గోంగూర	2
గోరుచిక్కుడు	50		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	50		30
క్యారెట్	34	పుదీన	1
క్యాప్సికం	60		20

\-ఖమ్మం వ్యవసాయం

జగమంతా.. రామమయం

అయోధ్యలో బాల రామయ్య ప్రతిష్ఠ సందర్భంగా సంబురాలు
- రామాలయాలకు పోటెత్తిన భక్త జనం
- ర్యాలీలు, శోభాయాత్రలతో వీధులన్నీ కళకళ
- టీవీల్లో ప్రతిష్ఠ కార్యక్రమం వీక్షణ

అంతా రామమయం.. జగమంతా రామమయం అన్న రీతిలోనే రామ నామ స్మరణ మారుమోగింది. సోమవారం అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ సందర్భంగా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో సంబురాలు అంబరాన్నంటాయి. ఈ మేరకు ప్రజలు తమతమ ఇళ్లను శుభ్రం చేసుకుని అలంకరించుకున్నారు. తెల్లవారుజాము నుంచే రామాలయాలకు పెద్దసంఖ్యలో తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధుల్లో జెండాలతో శోభాయాత్ర, ర్యాలీలు నిర్వహించారు. మధ్యాహ్నం ఇళ్లల్లో టీవీల్లో, ఆలయాల్లో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద స్క్రీన్లలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా పలు చోట్ల భక్తులకు అన్నదానం కార్యక్రమాలు, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఇళ్ల ముందు అందంగా రంగురంగుల ముగ్గులు వేశారు. రాత్రి ఇళ్లల్లో దీపాలు వెలిగించారు. ఆలయాల్లో సైతం శ్రీరామ ఆకృతిలో దీపాలు వెలిగించారు. భజనలు, శ్రీరామ కీర్తనలతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

– సాక్షి నెట్‌వర్క్


రఘునాథపాలెం: కోయచలకలో...


ఖమ్మం గాంధీచౌక్: సీతారాముల ముగ్గు..


ఎన్ఎస్‌పీ రామాలయంలో ఎల్ఈడీ స్క్రీన్‌లో రాముల వారి ప్రాణప్రతిష్ఠను తిలకిస్తున్న భక్తులు


ఖమ్మంగాంధీచౌక్: సీతారామ లక్ష్మణ, హనుమంతుని వేషధారణలో చిన్నారులు


నేలకొండపల్లి: రాజేశ్వరపురంలో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం కుటుంబం


కామేపల్లి : పండితాపురంలో..


తిరుమలాయపాలెం: కొక్కిరేణిలో..


హారతి తీసుకుంటున్న మహిళలు


ఖమ్మం సహకారనగర్: శ్రీ రామకృష్ణ విద్యాలయంలో..


ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


పూజలు వీక్షిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర


జైశ్రీరాం అక్షరాల ఆకృతిలో విద్యార్థులు


కూసుమంచి: గట్టుసింగారంలో..


ఖమ్మంమయూరిసెంటర్: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ


ఖమ్మంరూరల్: అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు


ఖమ్మం హోల్‌సేల్ కూరగాయలు మార్కెట్‌లో..


ఖమ్మంఅర్బన్: వీవీపాలెంలో అన్నదానం..

అయోధ్యలో పోచారం భక్తబృందం


పోచారం భక్త బృందం సభ్యులు

కూసుమంచి: అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని పోచారం గ్రామానికి చెందిన శ్రీరామ భక్త కళాకారుల బృందం అయోధ్యకు చేరుకున్నారు. అక్కడ వారు కోలాట,భజనలతో ఆకట్టుకున్నారు. అయోధ్యలో తాము భజనల్లో పాల్గొనటం తమ అదృష్టంగా భావిస్తున్నామని భక్తబృందం సభ్యులు తెలిపారు.

చిరకాల స్వప్నం నెరవేరింది


పూలాభిషేకం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: హిందువుల ఆరాధ్య దైవం అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠతో హిందువుల చిరకాల స్వప్నం నెరవేరిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ఖమ్మంలో బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు రాటకొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ శ్రీరాముని కటౌట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, కార్తిక్, బీకొండ శ్యామ్, గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠతో హిందువుల ఐదువందల ఏళ్ల కల సాకారం అయిందని బీజేపీ గిరిజనమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జటోత్ మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైతే శ్రీరాముని జన్మస్థలంలో అక్కడే ఆలయ నిర్మాణానికి విగ్రహ ప్రతిష్ఠతకు కృషిచేసిన ప్రధాని నరేంద్రమోదీ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల స్వీకరణ


ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌కు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. 44వ డివిజన్ లెనిన్ నగర్‌లో ఖాళీ స్థలాలతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ఆస్పత్రుల యజమానుల తీరు ఇబ్బందులు కలిగిస్తున్నాయంటూ తదితర సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేశారు. కైకొండాయిగూడెంలో తమకు ఉన్న ఖాళీ స్థలంలో వేరొక వ్యక్తికి ఇంటి నంబర్ కేటాయించారని, కేఎంసీ నుంచి కేటాయించిన ఇంటి నంబర్ ఆధారంగా సదరు వ్యక్తి ఆ స్థలం తనదంటూ కోర్టుకు వెళ్లారని, ఇంటి నెంబర్‌ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంటి నంబర్లు కేటాయించాలని, ఒకే నెంబర్‌పై రెండు అసెస్‌మెంట్ నెంబర్లు ఉన్నాయని, ఒకటి రద్దు చేయాలని ఇలా పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు.

ఘనంగా కల్చరల్ డే


కల్చరల్ డేలో పాల్గొన్న విద్యార్థులు

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురంలో గల డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నేషనల్ యూత్ వీక్‌లో భాగంగా సోమవారం కల్చరల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ యువత తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో స్థిరపడాలన్నారు. జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, నెహ్రూయువ కేంద్రం వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికలకు ఏర్పాట్లు

కామేపల్లి : ఈ నెల 29న ఎస్ఎంసి ఎన్నికల నిర్వాహణకు సంబంధించి విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాను పంచాయతీల్లో ప్రదర్శించారు. 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నిక, అదే రోజు చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యుల ఎంపిక కూడా జరుగుతుందని గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారావత్ రాంజీ, కార్యదర్శి మాలోత్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు జర్పుల దేవాసింగ్, నాగిరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులున్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ

రఘునాథపాలెం: మండలంలోని కామాంచికల్ పంచాయతీ పరిధిలోని యువతకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా క్రికెట్ కిట్లును కాంగ్రెస్ పార్టీ, సీపీఐ గ్రామ శాఖల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కామాంచికల్, ముత్యాలగూడెం, పాటివారిగూడెం గ్రామ యువకులకు కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్‌క్రాస్ రోడ్డులోని శ్రీ రాంనగర్ యువతకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ క్రికెట్ కిట్లను నాయకులు పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె భుజంగరెడ్డి, చారి, శేషిరెడ్డి, రాజా, శివలింగం, రంగారావు, సురేష్ పాల్గొన్నారు.


రఘునాథపాలెం: కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు


ఖమ్మంరూరల్: శ్రీరాంనగర్‌లో..

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపిక


విద్యార్థులను, గైడ్ టీచర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

ఖమ్మం సహకారనగర్: జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపికైనట్లు త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం అభినందించారు. 9వ తరగతికి చెందిన వీక్షిత్, ధీరద్ చేసిన 'జవాన్ రక్ష కిసాన్ మిత్ర' ప్రాజెక్టు, డార్విన్ బాలాజీ, కార్తికేయ చేసిన లైఫ్ సేవర్ హెల్మెట్ అనే ప్రాజెక్టులు ప్రథమ బహుమతు, అమన్, అఖిల్‌రెడ్డి చేసిన మల్టిపుల్ డివైస్ ఫర్ పెరాలసిస్ అనే ప్రాజెక్టు ద్వితీయ బహుమతి సాధించాయన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డీఈఓ సోమశేఖర శర్మ, జిల్లా సైన్స్ అధికారి జగదీష్, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో అకాడమర్ కంపెనీ నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో తమ విద్యార్థులు 44మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, జె.రవీంద్రబాబు, ఎస్.శ్రీనివాసరావు, టీడీఓ ఎస్.కవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశం కోరుతూ ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపక బృందం

రఘునాథపాలెం: మండల కేంద్రమైన రఘునాథపాలెంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ఖమ్మం బాలికలు-1 నందు 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం కోరుతూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 5 వ తరగతి ప్రవేశానికి మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థినులు, 6 నుంచి 8వ తరగతుల్లో మైనారిటీ బ్యాక్‌లాగ్ ఖాళీల ప్రవేశాలకు ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ పాఠశాల నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 వరకు సంప్రదించి ఉచితంగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ స్వాతి తెలియజేశారు. ఇతర వివరాలకు 7331170860 సంప్రదించాలన్నారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రహదారి పంచాయితీని పరిష్కరించండి


తుమ్మలను సన్మానిస్తున్న భానుప్రసాద్

నేలకొండపల్లి: మండలంలోని తిరుమలాపురంలో నెలకొన్న దారి పంచాయితీని పరిష్కరించాలని గిరిజన రైతులు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వేడుకున్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తూ మండలంలోని కొత్తకొత్తూరు గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్ నివాసంలో మంత్రి తుమ్మల ఆగగా రైతులు తమ గోడును విన్నవించారు. ఏళ్ల తరబడి ఉన్న దారిని మూసివేసి తమకున్న కొద్దిపాటి భూములను సాగు చేసుకోకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తుమ్మల రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి తుమ్మలను భానుప్రసాద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, సాధు రమేష్‌రెడ్డి, తుపాకుల వెలగొండస్వామి, వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, తేజావత్ నరేష్, ఉండమోదుగుల శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక...

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ సర్పంచ్ వాంకుడోత్ విజయదీపక్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారందరికి పార్టీ కండవాలు కప్పి తుమ్మల స్వాగతించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కార్పొరేటర్ మల్లీదు జగన్, మందడపు భాస్కరరావు, గుత్తా వెంకటేశ్వర్లు, దీపక్ ప్రేమ్‌కుమార్, భద్రునాయక్, వీరయ్య, శ్రీను, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో


రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు

కూసుమంచి: అస్సాంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయయాత్రను బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవటంపై కాంగ్రెస్ నాయకులు సోమవారం కూసుమంచిలో ఖమ్మం-సూర్యాపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీని అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బీజేపీ కక్షపూరిత చర్యలు మానుకోవాలి నాయకులు డిమాండ్ చేశారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151
మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990
సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957